## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

**ఫోన్ నెం : 9885315759**



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు..

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily






సంపుటి: 03 సంచిక: 52 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ శనివారం జులై 12 2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Vijayawada, Visakhapatnam, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,


## క్యాన్సర్ కలకలం

**మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో అనుమానిత లక్షణాలు**

**సంజీవని అభియాన్‌తో వెలుగులోకి వచ్చిన షాకింగ్ నిజాలు**



6

మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి తీవ్ర కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. ఇది స్థానిక ప్రజలతో పాటు, ప్రభుత్వ వర్గాల్లోనూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.



# పునరుజ్జీవనం లక్ష్యం?

**ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై పాదయాత్రల ప్రభావం**

*2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఘోర పరాజయం (151 నుంచి 11 సీట్లకు పడిపోవడంతో) తర్వాత, పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మళ్ళీ తన పాత, బలమైన ఆయుధాన్ని బయటికి తీస్తున్నారు: పాదయాత్ర. ఇటీవల కార్యకర్తల సమావేశంలో స్వయంగా ప్రకటించిన ఈ నిర్ణయాన్ని, పార్టీ ముఖ్య నేత పేర్ని నాని కూడా కృష్ణా జిల్లా పార్టీ మీటింగ్‌లో ధృవీకరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి తిరిగి వెళ్లాలనే పట్టుదలతో ఉన్న జగన్, ఈ పాదయాత్రను 2029 ఎన్నికల కోసం ఒక కీలక వ్యూహంగా మలచుకుంటున్నారని స్పష్టమవుతోంది. ప్లీనరీ, జిల్లా స్థాయి సమావేశాల తర్వాత, సుమారు రెండేళ్లలో ఈ యాత్ర మొదలయ్యే అవకాశం ఉంది.*

### 2024 ఓటమి తర్వాత వ్యూహాత్మక అడుగు

### జగన్ ఆశలు మళ్లీ పాదయాత్రపైనే!

### పునరుజ్జీవనానికి పాదయాత్రే మంత్రమా?

**అమరావతి జులై 11 పెన్ సత్తా:** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ కేవలం 11 సీట్లకే పరిమితం కావడంతో, పార్టీని తిరిగి గాడిలో పెట్టేందుకు వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మరో పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో స్వయంగా ప్రకటించిన ఈ నిర్ణయాన్ని, పార్టీ ముఖ్య నేత పేర్ని నాని కూడా కృష్ణా జిల్లా పార్టీ సమావేశంలో ధృవీకరించారు. ఇది కేవలం పాదయాత్ర కాదు, 2029 ఎన్నికల ముందు పార్టీని బలోపేతం చేసేందుకు జగన్ పన్నిన వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

**పాదయాత్ర ప్రణాళిక, లక్ష్యాలు**


వైఎస్ఆర్‌సీపీ ప్లీనరీ, జిల్లా స్థాయి సమావేశాల తర్వాత సుమారు రెండేళ్ల వ్యవధిలో ఈ పాదయాత్ర

మిగతా 2లో

## బీజేపీ పాలనలో హక్కుల కోసం యువత పోరాడాలి

**రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిజం పదాలను తొలగిస్తున్న బీజేపీ**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే**



2


బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నుంచి లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఒడిశాలో జరిగిన సంవిదాన్ బచావో సమావేశ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

## అమెరికాలో ఉద్యోగాల కుదింపు

**1300 మందికిపైగా దౌత్యాధికారుల తొలగింపు..!**

**లేఆఫ్ నోటీసుల జారీ**

అమెరికా లో ఉద్యోగాల కుదింపు జరుగుతోంది. విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం.. 1300 మందికిపైగా దౌత్యాధి కారులను తొలగించేందుకు సిద్ధమైంది. 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలుస్తోంది.



2





# ఆస్తి

**జనాభా నియంత్రణ కాదు నిర్వహణ అవసరం**

**వచ్చే 20 ఏళ్లలో పెనుమార్పులు**

**జనాభా ప్రత్యుత్పత్తి రేటులో ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలి**

**వికసిత్ భారత్–2047లక్ష్య సాధనకు జనాభా పెరుగుదల కీలకం: సీఎం చంద్రబాబు**

**అమరావతి:** జనాభా భారం కాదు, ఆస్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుత కాలంలో జనాభా నియంత్రణ కాదు నిర్వహణ అవసరమన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణాదిలో జనాభా తగ్గుదల వల్ల నియోజకవర్గాల పునర్విభజనలో పార్లమెంట్ సీట్లు కూడా తగ్గుతాయనే చర్చ జరుగుతోందన్నారు. జనాభా ప్రత్యుత్పత్తి రేటులో 1.8 శాతంగా ఉన్న ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వికసిత్ భారత్–2047లక్ష్య సాధనకు జనాభా పెరుగదల ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమ్మిళిత వృద్ధే జనాభా పెరుగుదలకు సరైన మార్గమన్న సీఎం

మిగతా 2లో

# ఆశలు.. ఆంక్షలు

**ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**జిల్లాలకే పరిమితం, ఎన్నో ప్రశ్నలు** **జిల్లాల పునర్విభజనతో ప్రయాణ కష్టాలు**

**ఆటో కార్మికులపై ప్రభావం ఎంత?**

**ఒంగోలు, జూలై 11 పెన్ సత్తా:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆగస్టు 15న ప్రారంభం కానుంది. గత ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. అయితే, ఈ పథకం జిల్లాలకే పరిమితం కావడంపై మహిళల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం అందుబాటులో ఉండగా, ఏపీ ప్రభుత్వం కేవలం జిల్లాలకు మాత్రమే పరిమితం





2

## ఆస్తుల సీజ్‌కు అనుమతి

మద్యం కేసులో కీలక పరిమాణం

రూ.32 కోట్ల విలువైన ఆస్తుల జప్తునకు అనుమతి

2

## నలుగురు సస్పెన్షన్

**వైద్య కళాశాలలో నలుగురు సిబ్బందిపై క్రిమినల్ కేసులు**

**ముగ్గురు అరెస్ట్...ఒకరు పరారీలో**

**నిందితులపై కఠిన చర్యలకు సీఎం ఆదేశం**





2



## జలాశయానికి వరద ప్రవాహం

**3 గేట్లు ఎత్తి నీటి విడుదల**

**జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 1,75,233 క్యూసెక్కులు**

**మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81,195 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల**

2

## బీజేపీ పాలనలో యువత హక్కుల కోసం పోరాడాలి

భువనేశ్వర్: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నుంచి లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఒడిశాలో జరిగిన



సంవిదాన్ బచావో సమావేశ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. దళితులు, గిరిజనులు, ఈ దేశ యువత తమ హక్కుల కోసం బీజేపీ పాలనలో పోరాడాల్సి ఉంటుందన్నారు. ఒడిశాలోని దళితులు, ప్రభుత్వ ఆఫీసర్లపై బీజేపీ మద్దతుదారులు అటాక్ చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. పేదలు, దళితులు, గిరిజనులు తమ హక్కుల కోసం పోరాటం చేయడం నేర్చుకోకుంటే వాళ్లను బీజేపీ తుడిచి వేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం 160 పీఎస్‌యూలను ఏర్పాటు చేస్తే, బీజేపీ వాటిల్లో 23ను ప్రైవేటు పరం చేసిందన్నారు.

## అమెరికాలో ఉద్యోగాల కుదింపు..

**అమెరికా:** అమెరికా లో ఉద్యోగాల కుదింపు జరుగుతోంది. విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం.. 1300 మందికిపైగా దౌత్యాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఆ జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలుస్తోంది. వారందరికీ లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లను 120 రోజులపాటు సెలవుల్లో ఉంచనున్నారని, ఆ తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగిస్తారని తెలిసింది. వారిలో చాలామందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.ట్రంప్ యంత్రాంగం ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతోపాటు వారి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. ప్రస్తుత, మాజీ దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు.కాగా విదేశాంగ శాఖలో ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారిన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై ప్రభావం పడుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు టామ్ యజ్‌గెర్డీ అభిప్రాయపడ్డారు.అయితే అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికలో భాగంగా పెద్దఎత్తున ఫెడరల్ ఉద్యోగులను ట్రంప్ యంత్రాంగం తొలగిస్తోంది. ఇప్పటికే యూఎస్ ఎయిడ్, రెవెన్యూ సర్వీసెస్‌తోపాటు అనేక విభాగాల్లో భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు.

## నిందితుల ఆస్తుల సీజ్‌కు అనుమతి

విజయవాడ: ఏపీ మద్యం స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తుల జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. 32 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను సీజ్ చేసేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు ఆగస్టు 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు అధికారిని న్యాయస్థానం ఆదేశించింది. వీటిలో గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన 8 కోట్ల రూపాయల నగదుతో పాటు డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి (ఏ39)పై వచ్చే బుధవారం వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సిట్/సీఐడీ అధికారులను హైకోర్టు ఆదేశించింది. మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అంతకు ముందు పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సీ.నాగేశ్వరరావు వాదనలు వినిపించారు.మోహిత్‌రెడ్డి తండ్రి చెవిరెడ్డి భాస్కరరెడ్డి వద్ద పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది ఒకరు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నిందితుడిగా చేర్చారన్నారు. మద్యం ముడుపులను తరలించేందుకు తుడా ఛైర్మన్‌గా మోహిత్‌రెడ్డి తుడా వాహనాలను వినియోగించారని, ఎన్నికల్లో ఆ సొమ్మును ఖర్చు చేశారనేది ప్రధాన ఆరోపణ అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తుడా వాహనాలను పిటిషనర్ వినియోగించలేదన్నారు.మోహిత్‌రెడ్డి ప్రోద్భలంతో ముడుపుల సొమ్మును తరలించారనేందుకు ఆధారాలు లేవన్నారు. దర్యాప్తునకు సహకరిస్తారని, షరతులతో ముందస్తు బెయిలు ఇవ్వాలని కోరారు. సీఐడీ తరఫు వాదనలు వినేందుకు కోర్టుకు సమయం లేకపోవడంతో విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

## పునరుజ్జీవనం లక్ష్యం

ప్రారంభం కానుంది. “రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు... మీతో మాట్లాడతారు” అని పేర్ని నాని ప్రకటించారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజలతో నేరుగా సంబంధాలను పునరుద్ధరించుకోవడం, యువతను పార్టీ వైపు ఆకర్షించడం ప్రధాన లక్ష్యాలు. గతంలో నిర్వహించిన ‘ప్రజా సంకల్ప యాత్ర’ మాదిరిగానే, ఈసారి కూడా పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలోనే ప్రజలతో మమేకమవుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారించి, వారి ఆదరణ పొందాలని జగన్ భావిస్తున్నారు.

పాదయాత్రల చరిత్ర ఏపీ రాజకీయాలపై వాటి ప్రభావం

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో పాదయాత్రలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అనేకమంది నేతలు అధికారంలోకి రావడానికి, ప్రజల్లోకి వెళ్లడానికి వీటిని ఒక బలమైన సాధనంగా ఉపయోగించుకున్నారు.

వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి (2003): అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్న సమయంలో రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి 2004లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు.

చంద్రబాబు నాయుడు (2012-13): 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్ జైలులో ఉండగా, ఆయన సోదరి షర్మిల పాదయాత్ర నిర్వహించారు. అయినప్పటికీ, టీడీపీ విజయం సాధించింది.

జగన్మోహన్ రెడ్డి (2017-19): 2019 ఎన్నికల ముందు ‘ప్రజా సంకల్ప యాత్ర’ పేరుతో 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, 134 నియోజకవర్గాలను కవర్ చేసి ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారు.

నారా లోకేష్ (2023-24): 2024 ఎన్నికలకు ముందు టీడీపీ యువనేత నారా లోకేష్ ‘యువగళం’ పాదయాత్ర నిర్వహించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

ఈ పాదయాత్రల విజయాల సరసన, 2009లో చంద్రబాబు బస్సు యాత్ర చేసినా విజయం సాధించలేకపోయారు. ఇప్పుడు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తూ, 2024 ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్‌ఆర్‌సీపీని తిరిగి పుంజుకునేలా చేయడానికి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రే ఏకైక మార్గంగా భావిస్తున్నారు. ఈ కొత్త పాదయాత్ర ఏపీ రాజకీయాలను ఎలా ప్రభావితం చేస్తుందో చూడాలి.

## ఆశలు, ఆంక్షలు

చేయడంపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.గత ప్రభుత్వం పది ఉమ్మడి జిల్లాలను ఇరవై ఆరు కొత్త జిల్లాలుగా విభజించింది. ఈ పునర్విభజన వల్ల జిల్లాల విస్తీర్ణం తగ్గింది. దీనితో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రయోజనం పొందే మహిళల సంఖ్య తక్కువగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, గతంలో ప్రకాశం జిల్లాలో భాగమైన అద్దంకి ఇప్పుడు బాపట్ల జిల్లాలో ఉంది. అయితే, అద్దంకి ప్రజలు ఎక్కువగా ఒంగోలుకు (ప్రకాశం జిల్లా) వస్తుంటారు. ఇప్పుడు, అద్దంకికి చెందిన మహిళలు ఒంగోలుకు రావాలంటే ఉచిత ప్రయాణం సాధ్యం కాదు, వారు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల తలెత్తిన ప్రధాన సమస్య.

ఆర్థిక భారం తక్కువగా ఉంటుందా?

ఈ పథకం వల్ల ప్రభుత్వానికి లేదా ఆర్టీసీకి పెద్దగా నష్టం ఉండదని అధికారులు భావిస్తున్నారు. బస్సుల్లో కూడా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రద్దీ ఉండదని, బస్సుల సంఖ్యను పెద్దగా పెంచాల్సిన అవసరం ఉండదని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే మహిళలు పని ఉంటేనే బస్సుల్లో ప్రయాణిస్తారు, జిల్లా దాటి వెళ్లాల్సి వస్తే ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.ఈ పథకం ఆటో కార్మికులపై పెద్దగా ప్రతికూల ప్రభావం చూపదని భావిస్తున్నారు. జిల్లాల్లోని గ్రామాల మధ్య ఎక్కువగా షేరింగ్ ఆటోలు తిరుగుతుంటాయి. అయితే, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆర్టీసీ బస్సు అయినా, ఆటో అయినా ఒకటే అనే ధోరణిని ఆటోమేటిక్‌గా ప్రదర్శిస్తారు. మొత్తం మీద, ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రభుత్వానికి పెద్దగా భారం లేకుండానే అమలు అవుతుందని భావిస్తున్నారు. అయితే, జిల్లాల పరిమితిపై మహిళల నుంచి వస్తున్న అభ్యంతరాలను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

## జనాభా భారం కాదు... ఆస్తి

జనాభా పెరుగుదలకు మంచి పాలసీని తీసుకొస్తామన్నారు. అభివృద్ధి ఉన్న చోటుకి ప్రజలు వలస వస్తారనటానికి హైదరాబాద్ ఓ ఉదాహరణ అని గుర్తు చేశారు. వారసత్వంగా వచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జనాభా వద్దనుకునే వారు రోజురోజుకు పెరుగుతుండటం మంచిదికాదన్నారు. ఈ సమస్యను అధిగమించాలని పిలుపునిచ్చారు. సరైన ఆదాయం, ఉద్యోగం లేకపోవడం వల్లే చాలామంది పిల్లలు వద్దనుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. విధానాల్లో మార్పులు ద్వారా ఈ సమస్యలను అధిగమించాలని సూచించారు.తెలుగువారు అగ్రస్థానంలో : జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. గతంలో జనాభా నియంత్రణకు ఎక్కువ శ్రద్ధ పెట్టామని గుర్తు చేశారు. వివిధ విధానాలు తగిన ఫలితాలు రానప్పుడు వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## నలుగురు సస్పెన్షన్

కాకినాడ: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో బీఎస్సీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సుల విద్యార్థినుల పట్ల కొందరు సిబ్బంది లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అంశం బయటపడింది. ల్యాబ్ సహాయకుడుతో పాటు మరో ఉద్యోగి వికృత చేష్టలపై ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఫిర్యాదు అందింది. ఈ నెల 8న కొందరు విద్యార్థినులు ఫ్యాకల్టీ వద్ద విలపించడంతో కళాశాల అంతర్గత కమిటీ ద్వారా విచారణ జరిపించారు.మైక్రోబయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల్లో కొందరు సిబ్బంది తమ పట్ల అసభ్యంగా వ్యవహరించిన తీరును దాదాపు 50 మంది విద్యార్థినులు కమిటీ ముందు చెప్పారు. తాను శాశ్వత ఉద్యోగినని, ఎవరూ ఏమీ చేయలేరని ల్యాబ్ సహాయకుడు విద్యార్థినులను బెదిరిస్తున్నట్టు తెలిసింది. కొంత మంది ల్యాబ్ అసిస్టెంట్లు విధులకు మద్యం తాగి వస్తున్నారని కూడా కమిటీకి చెప్పారు. వేధింపుల వ్యవహారంపై తమ దృష్టికి వచ్చిన వెంటనే విచారణ జరిపించామని ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ చెప్పారు. ల్యాబ్ అటెండెంట్ కళ్యాన్ చక్రవర్తితో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు జిమ్మి రాజు, గోపాల కృష్ణ, ప్రసాద్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. నలుగురిపై పోలీసు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. అనంతరం జిమ్మీ రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కల్యాణ్‌చక్రవర్తి పరారీలో ఉన్నారు. మొబైల్ స్విచ్ఛాఫ్ చేసి కల్యాణ్‌చక్రవర్తి వెళ్లిపోయారు. కల్యాణ్‌చక్రవర్తి పెట్టుకున్న సెలవును సైతం హెచ్‌వోడీ రద్దు చేశారు. ఘటనపై నివేదిక, తీసుకున్న చర్యలను కాకినాడ జీజీహెచ్ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపారు. స్పందించిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ : వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పందించారు. వేధింపులపై ఫిర్యాదు చేసిన విద్యార్థినులను శైలజ అభినందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుని సుమోటోగా తీసుకుని కలెక్టర్, ఎస్పీ, డీఎంఅండ్‌హెచ్‌వో, డీఎంఈకి నోటీసులు పంపారు. నిందితులకు కఠినశిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు : కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో లైంగిక వేధింపుల ఘటన బాధ్యులను సస్పెండ్ చేశామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ నెల 9న ప్రిన్సిపల్‌కు స్టూడెంట్ నుంచి మెయిల్ వచ్చిందన్నారు. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. వాట్సాప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. కళాశాలలో ఎన్జీవో, ఎంబీబీఎస్‌తో కూడిన ఇంటర్నల్ కమిటీ ఉందని తెలిపారు. కల్యాణ్ చక్రవర్తి, జిమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌పై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సస్పెండ్ అనంతరం విచారణ చేపట్టామన్నారు. కళాశాలలో ఇలాంటివి గతంలో జరిగాయా అనే కోణంలోనూ విచారణ చేపట్టామన్నారు. వేధింపులపై మెయిల్ పంపిన అమ్మాయిని అభినందిస్తున్నాం అని వెల్లడించారు. రంగరాయ ఘటనపై మూడు ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్ టౌన్ పీఎస్‌లో 2, టూ టౌన్‌లో ఒక ఫిర్యాదు అందాయన్నారు. నలుగురినీ అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

**శ్రీశైలం:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి లక్షా 75 వేల 233 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81 వేల 195 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఔట్‌ఫ్లో లక్షా 70 వేల 347 క్యూసెక్కులుగా ఉంది.పోతిరెడ్డిపాడు నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల 315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 32 వేల 237 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు



పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 203.4 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్‌లోనే వరద ప్రారంభమైంది. జులై మొదటి వారానికి దాదాపు జలాశయం నిండిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. స్పిల్ వే వద్ద నీటిమట్టం ఎగువన 29.300 మీటర్లు ఉండగా దిగువన 20 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 3,72,732 క్యూసెక్కుల వరద నీటిని స్పిల్ వే ఛానల్ ద్వారా తిరిగి గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు.మరోవైపు పోలవరం మండలం పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా గురువారం 7,700 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడికాలువలోకి విడుదల చేసినట్లు పర్యవేక్షణ డీఈ సురేష్ చెప్పారు. గతవారం రోజులుగా పట్టిసీమ పంపుల నుంచి కుడికాలువలోకి 2.1 టీఎంసీలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.మరోవైపు గోదావరికి వరద పెద్ద ఎత్తున వచ్చి చేరుతోంది. మహారాష్ట్రలోని నాసిక్ పరిసరాల్లో కురిసిన వర్షాలకు నీరంతా దిగువకు రావడంతో వరద ప్రవాహం గణనీయంగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం 7 గంటలకు భద్రాచలం వద్ద 25.07 అడుగులకు నీటిమట్టం చేరింది. బుధవారం సాయంత్రం 19 అడుగులు ఉన్న వరద 24 గంటల్లో 6 అడుగుల మేర పెరిగింది.

# వరుస విమాన ప్రమాదాలు... శిక్షణ లోపమా

సంపాదకీయం

భారత సైన్యంలో ఎయిర్‌ఫోర్స్ ఎంతో కీలకమైనది. మారుతున్న యుద్ధ రీతులతో ఇప్పుడు ఎయిర్‌ఫోర్స్ ప్రాధాన్యత పెరిగింది. గతంలో చేసిన సర్జికల్ స్ట్రైక్, ఇటీవల పహల్గాం ఉగ్రదాడకి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో నేవీ,ఎయిర్‌ఫోర్స్ కీలకంగా వ్యవహరించాయి. అయితే యుద్ధాల్లో మరణించిన వారిని వీరుడు అంటారు. కానీ, మన పైలట్లు.. యుద్ధం చేయకండానే దుర్మరణం చెందుతున్నారు. ఇటీవలి శిక్షణ విమాన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన కొన్ని నెలల్లో జాగ్వార్, మిరాజ్ వంటి యుద్ధ విమానాలు కూలిపోవడంతో సుశిక్షిత పైలట్లు ప్రాణాలు కోల్పోతున్నారు. 2017?2022 మధ్య 20 యుద్ధ విమానాలు, ఏడు హెలికాప్టర్లు, ఆరు శిక్షణ విమానాలు, ఒక కార్గో విమానం కూలినట్టు ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించింది. ఈ నేపథ్యంలో, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఒక పోస్టు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పాత విమానాలు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) నిర్వహణ, శిక్షణ సమస్యలపై కీలక చర్చను లేవనెత్తుతోంది.మిగ్?21 విమానాలు భారత వైమానిక దళంలో దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. 1963లో ఇంపోర్ట్‌తో ప్రారంభమై, నాసిక్‌లోని హెచ్ఏఎల్ వద్ద అసెంబుల్ చేయబడిన ఈ విమానాల ఉత్పత్తి 1985లో నిలిచిపోయింది. అయినప్పటికీ, ఈ 40 ఏళ్ల పాత విమానాలను అవియానిక్స్ అప్‌డేట్‌లు, నిర్వహణతో ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. ఈ విమానాలు శిక్షణ సమయంలో జరిగిన టెస్ట్ ఫ్లైట్‌లలో అనేకసార్లు కూలిపోయాయి, దీని వల్ల 170 మంది సుశిక్షిత పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. ఒక్కో పైలట్‌ను శిక్షణ ఇచ్చి, యుద్ధ విమానాన్ని నడపగలిగే స్థాయికి తీసుకురావడానికి దాదాపు 50 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. అయినప్పటికీ, ఈ విమానాలను 2025 డిసెంబర్ వరకు సర్వీసు నుంచి తొలగించేందుకు నిర్ణయం తీసుకోవడం, నిర్వహణలో ఆలస్యాన్ని సూచిస్తుంది.మిగ్?21ల స్థానంలో జాగ్వార్ విమానాలు వస్తున్నాయి, కానీ ఇవి కూడా 1979లో ఇండక్ట్ అయిన పాత విమానాలే. హెచ్ఏఎల్ నిర్మించిన ఈ విమానాలు కూడా తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో ఇద్దరు యువ పైలట్లు మరణించారు, ఇది జాగ్వార్ విమానాల నిర్వహణ, ఆధునీకరణ సమస్యలపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఐదు నెలల్లో మూడు జాగ్వార్ విమానాలు కూలిపోవడం, వీటి వయస్సు, నిర్వహణలో లోపాలను సూచిస్తోంది.హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)



భారత్‌లో వైమానిక రంగంలో కీలక సంస్థగా ఉన్నప్పటికీ, దాని నిర్వహణ, ఉత్పత్తి నాణ్యతపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సామాజిక మాధ్యమ పోస్టులో హెచ్ఏఎల్‌ను 'హిందుస్థాన్ ఆముదం లిమిటెడ్' అని వ్యంగ్యంగా పేర్కొంటున్నారు. సంస్థపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రతిబింబిస్తుంది. హెచ్ఏఎల్ వద్ద తయారైన విమానాలు తరచూ నిర్వహణ సమస్యలతో బాధపడుతున్నాయి, ఇది ప్రమాదాలకు ఒక కారణంగా చెప్పబడుతోంది. విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయడంతో.. ప్రయాణికుల కోసం ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఇండిగో విమానయాన సంస్థ తెలిపిందికొన్ని రోజుల క్రితమే ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. ఇండిగో సంస్థకు చెందిన విమానాన్ని పక్షి ఢీకొట్టింది. దీంతో విమానం కొంతమేర దెబ్బతింది. ఈ సంఘటన జరిగిన సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరంతా ఇండిగో విమానంలో పట్నా నుంచి కోల్‌కతా వెళ్తున్నారు. ఇక గతంలోనూ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. పక్షులు ఢీకొట్టడం వల్ల విమానంలో సాంకేతిక లోపాలు తలెత్తిన సందర్భాలు చాలా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.అదనంగా, 5వ తరం యుద్ధ విమానాలను తయారు చేస్తామని చెప్పడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.విమాన ప్రమాదాలు ఎక్కువగా శిక్షణ సమయంలో జరగడం ఆందోళనకరం. యుద్ధాల కంటే శిక్షణలోనే ఎక్కువ మంది పైలట్లు ప్రాణాలు కోల్పోవడం, శిక్షణ ప్రక్రియలో లోపాలను సూచిస్తుంది. పాత విమానాలను ఉపయోగించడం, సరైన నిర్వహణ లేకపోవడం, ఆధునిక శిక్షణ సౌకర్యాల కొరత వంటివి ఈ సమస్యలకు కారణాలుగా కనిపిస్తున్నాయి. ఒక్కో పైలట్ శిక్షణకు భారీ ఖర్చు చేస్తున్నప్పటికీ, ఈ ప్రమాదాలు ఆర్థిక, మానవ నష్టాలను కలిగిస్తున్నాయి.

# పుల్వామా దాడికి... ఈ కామర్స్ ఊతం

**ముంబై, జూలై 11,** ఆన్‌లైన్ షాపింగ్ మన జీవితంలో ఒక భాగమయ్యింది. ప్రతి రోజు ఆన్‌లైన్‌లో ఏదో ఒకటి బుక్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పుడు కూరగాయలు, పాలు, పండ్లు వంటి వాటిని కూడా హోం డెలివరీ చేస్తుండటంతో.. వాటిని కూడా ఆన్‌లైన్‌లోనే బుక్ చేస్తున్నారు. అయితే సామాన్యులతో పాటుగా నేరస్తులు, ఉగ్రవాదులు సైతం ఆన్‌లైన్ డెలివరీ యాప్స్‌ని విరివిగా వాడుకుంటున్నట్లు తెలుస్తుంది. తాజాగా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది.ఉగ్రవాదులు పేలుడు పదార్థాల కోసం ఈ-కామర్స్ వేదికలను వాడుతున్నారని ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. 2019 పుల్వామా దాడిలో పేలుడు పదార్థాలు కొనడానికి, 2022 గోరఖ్‌నాథ్ ఆలయ దాడిలో నిధుల కోసం డిజిటల్ మార్గాలను ఉపయోగించారని ఎఫ్ఏటీఎఫ్ పేర్కొంది. ఉగ్రవాదులు టెక్నాలజీని వాడుకుని డబ్బు సంపాదిస్తున్నారని, దాడి చేయడానికి కావలసిన వస్తువులు కొంటున్నారని ఎఫ్ఏటీఎఫ్ హెచ్చరించింది.ఉగ్రవాదులు డబ్బును ఒక చోటు నుంచి ఇంకో చోటుకు పంపడానికి, దాడికి కావలసిన వస్తువులు కొనడానికి ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లను వాడుతున్నారన్న విషయాన్ని మనీలాండరింగ్, టెర్రర్ ఫైనాన్సింగ్‌ను పర్యవేక్షించే సంస్థ అయిన ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. ఉగ్రవాద సంస్థలు డిజిటల్ టూల్స్ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాయని, వాటిని వాడుకుని దాడి చేయడానికి కావాల్సిన వస్తువులను సమకూర్చుకుంటున్నాయని ఎఫ్ఏటీఎఫ్ వెల్లడించింది.2019లో పుల్వామాలో జరిగిన దాడి కోసం ఉగ్రవాదులు అమెజాన్ నుండి పేలుడు పదార్థాలు తెప్పించుకున్నారని ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది చనిపోయారు. జైష్-ఎ-మొహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడి చేసింది. అధికారులు



వెల్లడించిన దాని ప్రకారం.. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఈ దాడిలో ముఖ్య పాత్ర పోషించాయి.2022లో గోరఖ్‌నాథ్ ఆలయంపై దాడి జరిగింది. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి పేపాల్ ద్వారా రూ. 6.7 లక్షలు విదేశాలకు పంపాడు. అంతేకాకుండా, అతను తన వివరాలు ఎవరికీ తెలియకుండా ఉండటానికి వీపీఎన్ సేవలను ఉపయోగించాడు. ఎఫ్ఏటీఎఫ్ ఈ విషయాలను తన రిపోర్టులో తెలిపింది. 2019 పుల్వామా దాడిలో ఈ-కామర్స్ సాయంతో పేలుడు పదార్థాలను సేకరించారని, 2022లో గోరఖ్‌నాథ్ ఆలయంపై జరిగిన దాడి ఘటనలో ఐఎస్ఎస్ నిధులు సమకూర్చడానికి 'పేపాల్', వీపీఎన్‌లను ఉపయోగించారని ఎఫ్ఏటీఎఫ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇలాంటి చర్యలని అరికట్టడం కోసం ఈ కామర్స్ సంస్థలపై దృష్టి సారించాలని కేంద్రానికి ఎఫ్ఏటీఎఫ్ సూచించింది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు.

# మహారాష్ట్రలో భారీగా కేన్సర్ కేసులు

## 3 లక్షల మందిలో 15 వేల మంది

ముంబై, జూలై 11, మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కలకలం రేపుతున్నాయి. 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్‌లో ఈ విషయం వెల్లడైంది. దాదాపు మూడు లక్షల మందికి సర్వే చేయగా, 14 వేల మందికి పైగా కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, హింగోలిలో ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు ఆలోచన లేదని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధిక కేన్సర్ కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది.మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడటం కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 'సంజీవని అభియాన్' పథకం ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాశ్ అబిత్కర్ అసెంబ్లీలో ప్రకటించారు. మార్చి 8 నుంచి 2,92,996 మందికి సర్వే చేయగా, 14,542 మందిలో కేన్సర్ వంటి లక్షణాలు కనిపించాయి. స్క్రీనింగ్ పరీక్షల అనంతరం ముగ్గురికి గర్భాశయ కేన్సర్, ఒకరికి రొమ్ము కేన్సర్, ఎనిమిది మందికి నోటి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కేన్సర్ నివారణకు ప్రత్యేక ఆసుపత్రి లేకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలోనూ ఒకే ఏడాదిలో 200 మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు.హింగోలి జిల్లాలో కేన్సర్ కేసులను గుర్తించడానికి అధికారులు సంజీవని పథకం ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. 7000 మందిలో సర్వైకల్, 3,500 మందిలో బ్రెస్ట్, 2000 మందిలో నోటి కేన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 8 నుంచి మొత్తం 2,92,996 మంది మహిళలకు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మహిళలకు కేన్సర్ లక్షణాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. వారి సమాధానాల ఆధారంగా 14,542 మంది మహిళల్లో కేన్సర్ తరహా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు.అయితే, హింగోలిలో మహిళల కోసం ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. కానీ, వ్యాధి నిర్ధారణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, జిల్లా ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ ఆసుపత్రుల్లో కేన్సర్‌కు చికిత్స అందిస్తామని మంత్రి చెప్పారు. టాటా మెమోరియల్ ఆస్పత్రి నుంచి శిక్షణ పొందిన 'కేన్సర్ వారియర్స్' ప్రతి నెలా నిపుణులతో కలిసి రెండుసార్లు 11 ఆస్పత్రులను సందర్శిస్తారని అసెంబ్లీకి తెలిపారు. ఎనిమిది జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించామని, అన్ని జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ మహమ్మారి వేగంగా వ్యాప్తిచెందుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది., దేశంలోనే అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదవుతున్న ఐదు రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (2,10,958) నిలిచింది. దీని తర్వాత మహారాష్ట్ర (1,21,717), పశ్చిమ్ బెంగాల్ (1,13,581), బిహార్ (1,09,274) తమిళనాడు (93,536) రాష్ట్రాలు ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి..

## తిరుమల ప్రసాదంలో సిక్కోలు జీడిపప్పు

**శ్రీకాకుళం, జూలై 11,** శ్రీకాకుళం జిల్లా పలాస జీడిపప్పుకు మరోసారి ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు సాధించింది. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ ( ఓటీఓపి ) పథకంలో భాగంగా ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఇప్పటికే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో పలాస జీడిపప్పును వినియోగిస్తున్నారు. శుచి, శుభ్రతకు పెట్టింది పేరు. ఆపై ఎంతో రుచిగా ఉంటుంది ఇక్కడ జీడిపప్పు. అంతర్జాతీయంగా కూడా ఎగుమతి అవుతోంది. జాతీయస్థాయిలో ఇక్కడ జీడిపప్పుకు గిరాకీ. ఈ ఏడాది ఉత్తమ జాతీయ అవార్డుకు ఎంపికయింది పలాస జీడిపప్పు. దీంతో మరోసారి శ్రీకాకుళం జిల్లా జాతీయస్థాయిలో చర్చకు వచ్చింది.పలాస జీడిపప్పునకు దశాబ్దాల చరిత్ర. ఉద్దానం ప్రాంతంలో ప్రధానంగా పండే పంట జీడి. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లో విస్తారంగా పండుతుంది జీడి. దాదాపు 24 వేల హెక్టార్లలో జీడి పంట సాగు చేస్తున్నారు. స్థిరమైన ఆదాయం ఈ పంట సొంతం. తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ లాభాలు సాధిస్తుంది జీడి. జీడి పంట సాగు, జీడి పరిశ్రమల నిర్వహణ ద్వారా దాదాపు 2 లక్షలకు పైగా కుటుంబాలు ఉపాధి పొందుతుంటాయి. అయితే దేశంలో మిగతా ప్రాంతాల కంటే పలాస జీడిపప్పులో నాణ్యత అధికం. అందుకే ఇక్కడి జీడిపప్పు వైపు మొగ్గుచూపింది తిరుమల తిరుపతి దేవస్థానం. ప్రసాదం తయారీలో ఇక్కడి జీడిపప్పును వినియోగిస్తోంది.

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ ' లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇక్కడి జీడిపప్పును ఎంపిక చేసింది. జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్ర బృందం ఉద్దానం ప్రాంతంలో జీడి పంటను పరిశీలించింది. పరిశ్రమల వద్ద జీడిపప్పు నాణ్యతను గుర్తించింది. ఇక్కడి పంట విశిష్టతను గుర్తించింది. కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రత్యేక బృందం నివేదికను సమర్పించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఇక్కడి జీడిపప్పును జాతీయ ఉత్తమ అవార్డును కట్టబెట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తో పాటు ఉద్యానవన శాఖ అధికారి ఈ ఉత్తమ అవార్డును స్వీకరించనున్నారు.విపత్తులతో పంటకు నష్టం ఉద్దానంలోజీడి సాగు దశాబ్దాలుగా వస్తోంది. ఇది పూర్తిగా వాణిజ్య పంట. స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే పంట. కానీ ఏటా వస్తున్న విపత్తులు జీడి పంటకు అపార నష్టానికి గురిచేస్తున్నాయి. సాధారణంగా వర్షాకాలంలో వచ్చే అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాలు, తుఫాన్లు బంగాళాఖాతం నుంచి ప్రారంభం అవుతుంటాయి. 2018లో వచ్చిన తితలి తుఫాన్ జీడిపంటకు అపార నష్టానికి గురిచేసింది. పూర్తిగా పంటను నాశనం చేసింది. దీంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మళ్లీ కొత్తగా రైతులు జీడి మొక్కలను నాటుకున్నారు. ఇప్పుడిప్పుడే జీడి పంట ఉత్పత్తి పెరుగుతోంది. ఈ దశలో టీటీడీ ఇక్కడి పప్పును గుర్తించింది. మరోవైపు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు రావడంతో.. దేశవ్యాప్తంగా పలాస జీడిపప్పు పేరు మార్మోగుతోంది. దీంతో దీనికి ఖండాంతర ఖ్యాతి దక్కుతుందని.. జీడీకి ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆశిస్తున్నారు.

## ఆరోపణల ఆధారాలు చూపాలి

## లేకపోతే దాడులు తప్పవు

**కాకినాడ**జక్కంపూడి కుటుంబంపై జనసేన పార్టీకి చెందిన నేతలు వివిధ మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ఆధారంతో చూపాలని లేని పక్షంలో తాము కూడా ఎదురుదాడి చేస్తామని వైసీపీ యువజన విభాగం ప్రాంతీయ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ హెచ్చరించారు..గురువారం సాయంత్రం కాకినాడలో గణేష్ బంధువుల స్వగృహంలో మీడియా నిర్వహించారు. తమ కుటుంబం గురించి జనసేన పార్టీ నేతలు బెట్టింగ్ మాఫియా, భూకబ్జాలు పేకాట క్లబ్బులు నిర్వహిస్తామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిలో ఆధారాలు చూపాలని తెలిపారు..ఓడిపోయిన గెలిచిన నిరంతరం ప్రజల్లోనే ఉంటామని తమ కుటుంబమే ఆ నియోజకవర్గాల్లో పాలన చేస్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. కూటమిగా వారు గెలిచారు తప్ప వారు బలం ఏమాత్రం లేదని కూటమి ఎప్పుడు బద్దలు అవుతుందో తెలియని అయోమయ స్థితిలో ఆ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారని విమర్శించారు...

## ఉచిత అంబులెన్స్ లు ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుపతి** రాజాష్ ఆచ్చారి, జేఎంసి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు ఉచిత అంబులెన్స్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం పద్మావతి మెడికల్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఎంతో దూరం నుంచి స్విమ్స్ కు వచ్చే పేదలు అంబులెన్స్ వినియోగానాకి వేల రూపాయలు చెల్లించ లేక ఇబ్బంది పడుతుండటంతో జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజేష్ ఆచ్చారి బృందం, జేఎంసి ట్రస్ట్ ఉచిత అంబులెన్స్ లు ప్రారంభించాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేదలకు ఈ అంబులెన్స్ లు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన చెప్పారు. డిజిల్ ఖర్చు, డ్రైవర్ బత్తా మినహా ఎటువంటి చార్జీలు చెల్లించాల్సిన పని లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, బాలిశెట్టి కిషోర్, తిరుత్తుణి వేణుగోపాల్, దూది శివ, పగడాల మురళీ, కొండా రాజ్మోహన్, బాబ్జీ, జానకిరామ్ రెడ్డి, శ్రావణ్, లక్ష్మీ, రవి, చరణ్ , లోకనాథం, దుర్గం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎంపీలను కలిసిన కమిషనర్



**కర్నూలు, జులై 11**

నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా నియమితులైన పి.విశ్వనాథ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**ఆస్పరి, జులై 11**

అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న వారికి తన సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎంపీ బస్తిపాటి నాగరాజు అందజేశారు. ఆస్పరి కి చెందిన సలీం భాషాకి వచ్చిన రూ.2,15,273 చెక్కు తో పాటు హొళగుంద కి చెందిన కురువ మహాలక్ష్మి కి వచ్చిన రూ.67,000 చెక్కును నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ లబ్దిదారులకు అందించారు. ఈ సందర్బంగా వారు సీఎంఆర్ఎఫ్ కింద డబ్బులు రావడానికి కృషి చేసిన ఎంపీ నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుందన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం సమీపంలో తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణం చేయాలి

**ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల కమిటీ విజ్ఞప్తి**

**హైదరాబాద్ జూలై 11**

ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ ఫారన్ లాంగ్వేజ్ సమీపంలోని ౧-జంక్షన్‌లో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం (అమరవీరుల స్థూపం) నిర్మాణం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు శుక్రవారం ప్రగతి భవన్ లో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చర్మెన్ బండి రమేష్ నేతృత్వం లో వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆందోళనకు కేంద్ర బిందువుగా ఉన్నందున ఈ ప్రదేశం గొప్ప చారిత్రాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ౧ఏంఅ సమావేశాలు, విద్యార్థి ఉద్యమాలు మరియు అఖిలపక్ష నాయకులు మరియు పౌర సమాజ సమూహాలతో కూడిన సామూహిక సమావేశాలు వంటి మైలురాయి సంఘటనలు ఉస్మానియా విశ్వవిద్యాలయం, తార్నాక, లాలాపేట, మాణికేశ్వర్ నగర్, చిలకలగూడ, వార్సిగూడ, బౌద్ధ నగర్, అడ్డగుట్ట మరియు పరిసర ప్రాంతం అంబర్‌పేట్, ఉప్పల్, మల్కాజ్‌గిరి. సికింద్రాబాద్ వివాదం శాంతినగర్ మరియు ముషీరాబాద్ వంటి ప్రాంతాలలో జరిగిన విశ్వయాన్ని వవ సందర్బంగా గుర్తు చేసారు. ఇఈఒజ సమీపంలోని ౧-జంక్షన్‌లోఈ స్మారక చిహ్నం తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన వారిని గౌరవిస్తుంది మరియు గర్వం, త్యాగం మరియు ప్రేరణకు శాశ్వత చిహ్నంగా పనిచేస్తుంది. ఇట్టి విషయమై ఇప్పటికే రెండు వినతి పత్రాలు సమర్పాయించినట్లు తిలిపారు.మరింత ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులను ఆమోదించడానికి మరియు ప్రారంభించడానికి మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు.

# మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు

**కర్నూలు, జులై 11**

సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం నాడు కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులను ఎలా పరిష్కరించాలో అనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఉమ్మడి జిల్లాలలో మధ్యవర్తిత్వంపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ రోజు భాగంగా కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు.

ఈ మీడియేషన్ ప్రక్రియ లో న్యాయవాదుల సహాయ సహకారాలు ఉంటే కేసులు ఎక్కువగా పరిష్కారమైతాయని తెలిపారు. కావున న్యాయవాదులందరూ ఈ మీడియేషన్కు సహకరించి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, సెక్రటరీ వెంకటేశ్వర్లు మరియు హైకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ రవి గువేరా, మీడియేషన్ శిక్షణ పొందిన న్యాయవాదులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.





# మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీ

**కర్నూలు, జులై 11**

సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మరియు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి శుక్రవారం మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. జడ్జి మాట్లాడుతూ.. ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ను ఉపయోగించుకుని ప్రజలు తమ కేసులను త్వరగా పరిష్కరించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. ఈ ర్యాలీ లో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, శిక్షణ పొందిన మీడియేషన్ న్యాయవాదులు నాగశేషయ్య, యూ. వి. లక్ష్మి, ఎస్సీ ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. శ్రీహరి మరియు న్యాయవాదులు, ట్రైని న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ మరియు పోలీసులు పాల్గొన్నారు.




# స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలకు ఆసరా

**బోయ కౌలుట్లయ్య కుటుంబానికి**
**రూ.2 లక్షల ఆర్థికసాయం**
**మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల**
**నేత్రాలయ వైద్యశాల కంటి**
**వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జూలై 11**

స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్- మార్గదర్శి - బంగారు కుటుంబం కింద గోనెగండ్ల నివాసి బోయ కౌలుట్లయ్య అనే రైతు కుటుంబానికి కలెక్టర్ రూ.2 లక్షల చెక్ ను అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్య పేదరికం వల్ల ఇబ్బందులు పడుతుండడంతో బంగారు కుటుంబం గా గుర్తించి మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.. 2 లక్షల రూపాయల డబ్బుతో పాడి గేదెలను కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించుకోవాలని కలెక్టర్ కౌలుట్లయ్యకు సూచించారు. మంచి పాడి గేదెలను చూసి ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.. మిగిలిన డబ్బుతో ఏవైనా లోన్ లు ఉంటే తీర్చేసుకుని వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతుకు తెలిపారు.బంగారు కుటుంబం గా గుర్తించిన కౌలుట్లయ్య కుటుంబానికి మార్గదర్శిగా సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు గారు రూ.2 లక్షలు అందించడం అభినందనీయమని కలెక్టర్ డా.సుధాకర్ రావు గారిని అభినందించారు..అవకాశమున్న వారు ఈ విధంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.. ఆర్థిక సాయమే చేయనక్కర్లేదని, బంగారు కుటుంబాలకు మెంటార్ గా విద్యా, ఉపాధి తదితర అంశాల్లో గైడెన్స్ ఇచ్చి వారికి తగిన సహకారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులే కాకుండా ఉద్యోగులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. పీ-4ను జయప్రదం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి నిపుణుడు డా.సుధాకర్ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

## గర్భధారణల మధ్య అంతరం అవసరం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 11**

గర్భధారణల మధ్య అంతరం అవసరమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టర్ గారి ఛాంబర్ లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా "ప్రపంచ జనాభా దినోత్సవం" మరియు "బాల్య వివాహాలను నిరోధించాలి" అనే అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11 వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవం" జరుపుకుంటామన్నారు.. అందులో భాగంగా ఈ సంవత్సరం "ప్రణాళికబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం" అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు... బాల్య వివాహాలు మరియు కౌమార గర్భాల నివారణకు కృషి చేయాలన్నారు. స్త్రీల ఆరోగ్యం మరియు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. పి. శాంతి కళా, జిల్లా కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.ఎల్.భాస్కర్, సంచార వైద్యం నోడల్ అధికారి డా.ఏం.రఘు, జిల్లా టీకాకరణ అధికారి డా. వై.నాగ ప్రసాద్, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్ట్ అధికారి డా.మహేశ్వర ప్రసాద్, మాస్ మీడియా అధికారి పి.శ్రీనివాసులు శెట్టి, గణాంక అధికారి పి.హేమసుందరం తదితరులు పాల్గొన్నారు.



# 'అక్షర ఆంధ్ర' ద్వారా నిరక్షరాస్యత ను నిర్మూలించాలి

## జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య

కర్నూలు, జూలై 11



అక్షర ఆంధ్ర' ద్వారా నిరక్షరాస్యత ను నిర్మూలించాలని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అక్షరాంధ్ర కార్యక్రమ నిర్వహణపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జాయింట్ కలెక్టర్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2029 నాటికి ఆ0ధ్రప్రదేశ్ లో 100% అక్షరాస్యత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకముగా అక్షర ఆంధ్ర కార్యక్రమము ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా నందు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను 15 నుండి 59 సంవత్సరముల మధ్య వయస్సు గల 1,61,914 మ0ది నిరక్ష్యరాస్యులను అభ్యాసకులుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశిత షెడ్యులు ప్రకారము సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ అందరు ప్రత్యేక చొరవ తీసుకొని వయోజన విద్యా శాఖ వారికి తగు సహకారం అ0ది0చి, అక్షరాస్యత పె0పునకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా డీఆర్డీఏ, మెప్మా, ఎన్ఆర్ఈజీఎస్ శాఖలు వారి పరిధినందు గల నిరక్ష్యరాస్యులను గుర్తించి, మ్యాచింగ్ - బ్యాచింగ్ నిర్వహించి, వాలంటీర్ లను ఎంపిక చేసి, ఒక్క వాలంటీర్ ద్వారా 10 మంది నిరక్ష్యరాస్యులను నమోదు చేయించి కార్యక్రమ విజయానికి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమము ద్వారా ఫైనాన్సియల్ లిటరసి, డిజిటల్ లిటరసి, ఫంక్షనల్ లిటరసి మొదలగు అంశాలు నేర్పి0చడము జరుగుతుందని, ఇది చదువురాని వారికీ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్య్రక్రమము ఆగస్టు -7 నుండి ప్రారంభించబడి, మార్చి-2026 నాటికీ 200 గంటలు (రోజుకు 2 గంటల చొప్పున ) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లా లో 5,75,296 మంది నిరక్ష్యరాస్యులను రాబోయే 3 సంవత్సరాలలో అక్షర ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమము ద్వారా వీరిని అక్షరాస్యులుగా చేసి, రాష్ట్రములో కర్నూలు జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. గత0లో నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమము మొదటి దశ నందు డీఆర్డీఏ కృషి అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి అధికారి సమర్దవంతముగా పనిచేసి , అక్షర ఆంధ్ర కార్యక్రమమును విజయవంతము చేయాలనీ ఆదేశించారు.కార్యక్రమములో వయోజన విద్య ఉప సంచాలకులు, కె.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ నాసర రెడ్డి, డి.ఆర్.డి.ఏ పి.డి వై.పి.రమణా రెడ్డి, మెప్మా పి.డి., యం.నాగశివలీల, డ్వామా పి.డి పి.వెంకటరమణయ్య, డి.పి.ఓ.,భాస్కర్, డి.డి.ఐ%డ%పి.ఆర్ కె.జయమ్మ, ఐ.సి.డి.యస్ పి.డి., నిర్మల, డిప్యూటి డి.ఈ.ఓ. రాజేంద్ర ప్రసాద్ మరియు వయోజన విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత 'విద్యార్థి దశ నుండే జనాభా నిర్వహణ పై అవగాహనా కలిగి ఉండాలి

## -డా!! కె.వేణుగోపాల్, సీఈఓ, సెట్కూరు

కర్నూలు, జులై 11




ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపాడు ప్రభుత్వ ఆదర్శ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుండే జనాభా పెరుగుదలపై అవగాహనా కలిగి వుండాలి. ప్రపంచ బ్యాంకు సీనియర్ డెమోగ్రాఫర్ గా పని చేసిన డా!! జె.సి.జకారియా 1987 లో ప్రపంచ జనాభా 5 బిలియన్లు చేరుకున్న సందర్భంగా ప్రపంచ జనాభా దినోత్సవం ను జరుపుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజెసారు. 1989 లో జూలై 11 వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం ను ఐఖ్య రాజ్య సమితి గుర్తించింది అని తెలిపారు. ప్రపంచ జనాభా దినం కేవలం జనాభా సంఖ్య కు సంబంధించినది కాదని ప్రపంచ జనాభా పోకడలు, అభివృద్ధి పై వాటి ప్రభావం మరియు పర్యావరణం గురించి అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యం అని, ప్రజలందరూ ముఖ్యంగా యువకులు పునరుత్పత్తి, ఆరోగ్యం, లింగ సమానత్వం, పేదరిక నిర్మూలన, తల్లి ఆరోగ్యం, బాలికల సాధికారత వంటి అంశాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. 2025 నాటికీ భారత దేశ జనాభా 1.46 బిలియన్లకు చేరుకున్నదని అంచనా వేయబడిందని, దేశంలో పని చేసే వయసు కలిగినవారు 68 శాతం ఉన్నారని, వృద్దుల జనాభా 7 శాతం ఉందని పురుషుల సగటు జీవిత కాలం 71 సంవత్సరాలు మహిళల సగటు జీవిత కాలం 74 సంవత్సరాలు గా అంచనా వేయబడినదని తెలిపారు. భారత దేశం సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో గణనీయ పురోగతి సాధించిందని, 1970 లో దాదాపు ఐదుగురు పిల్లల నుండి నేటికీ రెండుకు చేరుకున్నదని, ఐతే ఇదే పరిస్థితి కొనసాగితే 40 సంవత్సరాల తరువాత జనాభా తగ్గుముఖం పడుతుందని, సంతానోత్పత్తి రేటు 1.5 కు చేరుకుంటుందని, ఇది ప్రమాదకర సంకేతాలను సూచిస్తుందని దీనిపై విస్తృతంగా చర్చ జరగాలని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ, చిత్ర లేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ ఈరన్న రావు, సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి కృషి

## నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ

కర్నూలు, జూలై 11

నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహదారుల విస్తరణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాలన సాగిస్తామన్నారు. కాగా కమిషనర్‌కు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.






# కర్నూలు నగర అభివృద్ధి కి కృషి చేస్తున్నాం...

## -పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

కర్నూలు, జూలై 11



కర్నూల్ నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం అని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీల కు చెందిన అభివృద్ధి పనులకు మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పైలాన్ ను ఆవిష్కరించారు.మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు 75.70 లక్షలు వెచ్చించి శ్రీనగర్( రూ49 లక్షలు ), అశోక్ నగర్(రూ17 లక్షలు )లలో మురుగు నీటి కాలువలు అభివృద్ధి చేయుటకు మరియు శ్రీకృష్ణ కాలనీ(రూ9.70 లక్షలు) యందు రోడ్డు ఎత్తు పెంచడానికి ఈ నిధులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ను మూడు నెలల లోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.స్థానిక ప్రజలు మురళి , ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా సమస్యలు అన్నియు తీర్చడానికి మరియు నగర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.ఈ అభివృద్ధి పనుల పూజా కార్యక్రమంలో ఇన్చార్జ్ సూపరెంటెంట్ ఇంజనీర్ శేషసాయి,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,45 వార్డు కార్పొరేటర్ మాణక్యమ్మ , ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంజీవిని యోగా...

## సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే యోగాను ఆచరిద్దాం

## యోగాంధ్రా సాధనే ధ్యేయంగా ముందుకు సాగుదాం

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

## చిత్తూరు పి.వి.కే.యన్. డిగ్రీ కళాశాలలో 5వ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణీతల శిక్షణా తరగతులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

చిత్తూరు

మానవునికి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే యోగా.., ఆరోగ్య సంజీవిని అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. యోగాను జీవితంలో ఓ భాగం చేసుకొని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలని వారు సూచించారు.యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్..., యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరులోని పి వి కే ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజుల పాటు జరిగే ఐదవ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణేతల శిక్షణా తరగతులను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి జీవన్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణీతల శిక్షణా తరగతుల సమావేశాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నగర మేయర్ కుమారి అముద, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏ రాధిక, వేమూ విద్యాసంస్థల చైర్మన్ చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, యోగాంధ్రా సాధన వైపు అడుగులేస్తున్నారని తెలియజేశారు. ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏపీలో నిర్వహించి, గిన్నిస్ బుక్ రికార్డు సాధించడం దీనికి నిదర్శనం అన్నారు. ఇందులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని, యోగాసనాలు చేసి, ప్రజలను చైతన్య పరచడం చూస్తే... యోగా ఆచరించడం మనిషికి ఎంత అవసరమో తెలియజేస్తోందన్నారు. దీని పై అవగాహన కలిగిన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సభ్యులు.., ఐదవ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణీతల శిక్షణా తరగతుల ద్వారా యోగాను ప్రజలకు మరింత చేరువచేసి, వారి సంపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేయగలరని తాము ఆశిస్తున్నట్లు ఎంపీ, ఎమ్మెల్యేలు తెలియజేశారు.

# తల, మొండెం వేరు చేసి చంపిన హత్య కేసును చేధించిన పోలీసులు

## ముదిగుబ్బ,శివారులోని బైపాస్ రోడ్డు అటవీప్రాంతంలోజరిగిన హత్య

## ఐదుగురు నిందితులు అరెస్టు..రిమాండుకు తరలింపు

శ్రీసత్యసాయి

ఓ వ్యక్తిని హత్య చేసి తల మొండెం వేరు చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ముదిగుబ్బ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో సి ఐ శివ రాముడు తో కలిసి డిఎస్పీ హత్య కేసు వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నిందితులు కమతం కాటమయ్య, (66), బెట్టకుంద వెంకటరమణప్ప (64), కమతం రామక్రిష్ణ (25), సాకె మధుబాబు (22) మంకముతక శంకర (75) అను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ నెల మూడవ తేది ఉదయం ముదిగుబ్బ గ్రామ శివారులోని, బైపాస్ రోడ్డుకు దగ్గరలో గల చిన్నబుద్దం గుట్ట వద్ద గల అంకె పవన్ కుమార్ చేనులో ఒక మగ వ్యక్తి శవం తల లేకుండా మొండెం మాత్రమే ఉండి, శవం నుండి సుమారు 50 మీటర్ల దూరంలో తల పడి ఉండి, శవం ప్రక్కనే ఒక కొత్త స్కూటీ నిలబెట్టి ఉండటం చూసిన ముదిగుబ్బ గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. శవం ప్రక్కన ఉన్న స్కూటీ, మొబైల్ ఫోన్ ఆధారంగా చనిపోయిన వ్యక్తి పేరు బుగుడే విశ్వనాథ్, (42) అని గుర్తించారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి ఫోన్ కాల్ డాటా ఆధారంగా అనుమానితులను గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి వారినుంచి మూడు వేట కొడవళ్ళు, ఒక ఆటో, మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు

## సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు పోలీస్ కమీషనరేట్ పరిధిలో ది.10.07.2025వ తేదీ నుండి ది.09.10.2025వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు లో ఉంటాయి.నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలును పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడను

## సీఎం చంద్రబాబుతోనే ప్రజల వద్దకు పాలన సాధ్యమవుతోంది

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజలకు సత్వర న్యాయం జరుగుతోంది

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలు వద్దకు పాలన సాధ్యమవుతోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా.., శుక్రవారం చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు 16 వార్డు, దుర్గా నగర్ కాలనీలోని రొశి నగర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పాల్గొన్నారు. అంతకుముందు 16వ వార్డుకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రొశి నగర్ కాలనీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలోని గడప గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.., ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.., వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేస్తూ.. ముందుకు సాగారు. అంతేకాకుండా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.., మరి కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు,ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో పింఛన్ ను అందజేస్తున్నారా లేదా.., కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఇందుకు ప్రజలు ,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... మాది ప్రజా ప్రభుత్వమన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కార్పోరేటర్ అశోక్, 16 వార్డు టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్ న్యూస్

### ఎల్కేజి నుండి పియుసి వరకు ఉచిత బస్సు ప్రయాణం

**బెంగళూరు జూలై 11**

కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో ఒఐఉ (లోయర్ కిండర్ గార్టెన్) నుండి ఖజఅ (ప్రీ-యూనివర్సిటీ కోర్సు) వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి ఆ.ఐ. శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సేవ విద్యార్థులు విద్యను పొందడాన్ని సులభతరం చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు, సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు.ఈ మేరకు ఎక్స్ వేదిగా.. "ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది! ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల్లో ఒఐఉ నుండి ఖజఅ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది" అని డిప్యూటీ సిఎం ఆ.ఐ. శివకుమార్ చెప్పారు.

# చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

### డోర్‌టుడోర్ చెత్త సేకరణ వంద శాతం నిర్వహిస్తాం

### చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలు

**కర్నూలు, జులై 11**

కర్నూలు నగరంలో అనేక మార్పుచేర్పులకు శ్రీకారం చుట్టి చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని గార్గేయపురం, జొహరపురం ప్రాంతాల్లో డంప్ యార్డులను పరిశీలించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పి.విశ్వనాథతో కలిసి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. తర్వాత విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ.. కర్నూలును చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఆ దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలను టెండర్ పిలిచామని, రెండు మూడు నెలల్లో నగరానికి వస్తాయన్నారు. జొహరపురం, గార్గేయపురం డంప్ యార్డుల్లో లెగసి, సాలిడ్ వెస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. జోహరపురం డంప్ యార్డులో చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గార్బేజ్ ట్రాన్సపోర్ట్ సిస్టం (జిటియస్) త్వరలో తీసుకోరాబోతున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దానికోసం రెండు వాహనాలు మంజూరు చేస్తున్నామని, తద్వారా చెత్తా సేకరణ వాహనాల ప్రయాణం తగ్గించవచ్చని తెలిపారు. నగరంలో నుండి 200-220 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, కర్నూలుతో పాటు పరిసర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా నిల్వ లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. వేస్టేజ్‌తో వచ్చే సంవత్సరం 4 లక్షల టన్నుల ఎరువులను తయారు చేసి 50 మార్కెటింగ్ సంస్థల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వేస్ట్ ఫ్యాకల్టీ, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్లాంట్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూల్ నగరం స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. నూతనంగా తీసుకొచ్చే ఎలక్ట్రిక్ వాహనాల్లో క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గతంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ

### పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎంపీ

**ఆస్పరి, జులై 11**

కర్నూలు జిల్లా ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనీకి చేశారు. పాఠాశాలలో విద్యా బోధన, మధ్యాహ్నం భోజనం అమలవుతున్న తీరును, అక్కడి వసతుల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే తమకు బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ కి వినవించుకున్నారు. బస్సు సౌకర్యం కలిపించడం తో పాటు పాఠాశాలకు కాంపౌండ్ వాల్ ను ఏర్పాటు చేయాలని కోరగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆనంతరం రికార్డులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు అర్థమయ్యే రీతీలో బోధించడంతో పాటు, విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలనీ ప్రిన్సిపల్ సమీరాను కోరారు.






# మహారాష్ట్రలో భారీగా కేన్సర్ కేసులు

### 3 లక్షల మందిలో 15 వేల మంది

ముంబై, జూలై 11, మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కలకలం రేపుతున్నాయి. 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్‌లో ఈ విషయం వెల్లడైంది. దాదాపు మూడు లక్షల మందికి సర్వే చేయగా, 14 వేల మందికి పైగా కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, హింగోలిలో ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు ఆలోచన లేదని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధిక కేన్సర్ కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది.మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడటం కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 'సంజీవని అభియాన్' పథకం ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాశ్ అబిత్కర్ అసెంబ్లీలో ప్రకటించారు. మార్చి 8 నుంచి 2,92,996 మందికి సర్వే చేయగా, 14,542 మందిలో కేన్సర్ వంటి లక్షణాలు కనిపించాయి. స్క్రీనింగ్ పరీక్షల అనంతరం ముగ్గురికి గర్భాశయ కేన్సర్, ఒకరికి రొమ్ము కేన్సర్, ఎనిమిది మందికి నోటి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కేన్సర్ నివారణకు ప్రత్యేక ఆసుపత్రి లేకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలోనూ ఒకే ఏడాదిలో 200 మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు.హింగోలి జిల్లాలో కేన్సర్ కేసులను గుర్తించడానికి అధికారులు సంజీవని పథకం ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. 7000 మందిలో సర్వైకల్, 3,500 మందిలో బ్రెస్ట్, 2000 మందిలో నోటి కేన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 8 నుంచి మొత్తం 2,92,996 మంది మహిళలకు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మహిళలకు కేన్సర్



లక్షణాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. వారి సమాధానాల ఆధారంగా 14,542 మంది మహిళల్లో కేన్సర్ తరహా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు.అయితే, హింగోలిలో మహిళల కోసం ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. కానీ, వ్యాధి నిర్ధారణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, జిల్లా ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ ఆసుపత్రుల్లో కేన్సర్‌కు చికిత్స అందిస్తామని మంత్రి చెప్పారు. టాటా మెమోరియల్ ఆస్పత్రి నుంచి శిక్షణ పొందిన 'కేన్సర్ వారియర్స్' ప్రతి నెలా నిపుణులతో కలిసి రెండుసార్లు 11 ఆస్పత్రులను సందర్శిస్తారని అసెంబ్లీకి తెలిపారు. ఎనిమిది జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించామని, అన్ని జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ మహమ్మారి వేగంగా వ్యాప్తిచెందుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది., దేశంలోనే అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదవుతున్న ఐదు రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (2,10,958) నిలిచింది. దీని తర్వాత మహారాష్ట్ర (1,21,717), పశ్చిమ్ బెంగాల్ (1,13,581), బిహార్ (1,09,274) తమిళనాడు (93,536) రాష్ట్రాలు ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి..

# రెండో రోజు ముగిసిన ఆట

## ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్

## భారత్ స్కోర్ 145/3-

అండర్సన్, తెందూల్కర్ ట్రోఫీలో భాగంగా ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. ఓవర్ నైట్ స్కోర్ 251/4తో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టు ఆట ముగిసే సమయానికి 145/3 పరుగుల వద్ద నిలిచింది. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (53), రిషభ్ పంత్ (19) ప్రస్తుతం క్రీజులో ఉన్నారు.ఆరంభంలోనే భారత్‌కు షాక్ తగిలింది. 13 పరుగుల వద్ద టీమ్?ఇండియా తొలి వికెట్ కోల్పోయింది. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్లిప్స్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి యశస్వి జైస్వాల్ (13) వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్? మరో ఓపెనర్? కేఎల్ రాహుల్?తో నిలకడగానే ఆడారు. ఈ క్రమంలోనే 20 ఓవరల్లో బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో కరుణ్‌నాయర్ (40) జోరూట్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యారు. 74 పరుగుల వద్ద రెండో వికెట్ టీమ్ఇండియా కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శుభ్?మన్ గిల్ కాసేపు రాహుల్?తో కలిసి చక్కదిద్దారు. అనంతరం 33.1 ఓవర్లో క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ జెమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి శుభ్‌మన్ గిల్ (16) వెనుదిరిగాడు. 107 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోగా, రిషభ్ పంత్ క్రీజులోకి వచ్చి అండగా నిలిచాడు.అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్‌ను మొదలుపెట్టిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించగా, బ్రెండన్ కార్స్ (56), జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆదరగొట్టారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ తీశారు.

తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న స్టార్ పేసర్ బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే కీలకమైన స్టోక్స్, రూట్?ను పెవిలియన్?కు పంపి టీమ్ఇండియాను గేమ్‌లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్?ను ఔట్ చేసి ఐదో వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు.




# ఆ మీటింగ్‌కు భారత్ దూరం... ఇంతకీ టోర్నీ ఉంటుందా?

బంగ్లాదేశ్ పర్యటనను బీసీసీఐ వాయిదా వేయడంతో తాజాగా 2025 ఆసియా కప్? టోర్నీ నిర్వహణపై కూడా సందిగ్ధం నెలకొంది. బంగ్లాలో రాజకీయ పరిస్థితుల కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే బీసీసీఐ ఈ పర్యనను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. అయితే జూలై ఆఖరి వారంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఆసియా కప్ నిర్వహణపై చర్చ జరగనుంది. బంగ్లా క్యాపిటల్ ఢాకా ఈ మీటింగ్?కు వేదిక కానుంది.ఇక్కడే అసలు సమస్య వచ్చింది. బంగ్లాలో జరగనున్న మీటింగ్‌కు హాజరు కావడం లేదని భారత్ ఇప్పటికే తేల్చి చెప్పిందట. అటు శ్రీలంక కూడా ఇదే బాటలో నడుస్తుంది. తాము కూడా ఈ మీటింగ్?లో పాల్గొనడం లేదని శ్రీలంక కూడా సమచారం ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. భారత్, శ్రీలంక హాజరు కాకపోయినప్పటికీ షెడ్యూల్ ప్రకారమే ఏసీసీ మీటింగ్ జరగడం పక్కా అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారి ఒకరు వెల్లడించారు.'సమావేశానికి మరో రెండు వారాల సమయం ఉంది. అన్ని సభ్య దేశాలు హాజరయ్యేందుకు ప్లాన్ చేసుకుంటున్నాయి. ఒకవేళ ఎవరైనా బంగ్లాదేశ్?కు రాకూడదని భావివింటినట్లైతే, వాళ్లు ఆన్‌లైన్ ద్వారా మీటింగ్‌లో పాల్గొనవచ్చు. సమావేశం మాత్రం తప్పకుండా ఢాకాలోనే జరుగుతుంది. జులై 20- 24 మధ్య బంగ్లాదేశ్- పాకిస్థాన్ మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. అందుకే ఏసీసీ సమావేశం ఇక్కడే నిర్వహించనుండటం సబబే. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఏసీసీ సమావేశం ఢాకాలో జరగలేదు' అని పీసీబీ బోర్డు ప్రతినిధి పేర్కొన్నారు.అయితే ముందుగా చేసిన షెడ్యూల్ ప్రకారం, ఈ సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాలి. ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు భారత్‌లోకి ఇవ్వడం కష్టంగా కనపిస్తోంది. 2025 ఛాంపియన్ ట్రోఫీ నుంచే ఈ ఒప్పందం అమలలో ఉంది. అప్పుడు ఆ టోర్నీకి పాకిస్థాన్ అతిథ్యం ఇవ్వగా, భారత్ మ్యాచ్‌లు దుబాయ్‌లో నిర్వహించారు. అందుకే టోర్నీని వేరే దేశానికి షిఫ్ట్ చేయాలని ఏసీసీకి బీసీసీఐ అడిగే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, అసలు టోర్నీని నిర్వహించేందుకు సిద్ధమేనా అని బీసీసీఐని ఏసీసీ కూడా అడిగినట్లు కథనాలు వస్తున్నాయి. అయితే టోర్నీలో పాల్గొనడం పక్కా అని బీసీసీఐ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. అయితే మ్యాచ్?లు భారత్‌లో కాకుండా దుబాయ్?లో నిర్వహించేందుకూ బీసీసీఐ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.




# హెచ్‌సీఏ కేసులో రంగంలోకి ఈడీ

## ఎఫ్ఐఆర్, కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి లేఖ

**హైదరాబాద్, జూలై 11** : హెచ్‌సీఏ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. హైదరాబాద్ క్రికెట్ క్లబ్ అవకతవకల వ్యవహారాన్ని విచారించేందుకు సన్నద్ధమైంది. ఈ క్రమంలో శుక్రవారం సీఐడీ అధికారులకు హెచ్‌ఏసీ కేసు వివరాలు ఇవ్వాలని లేఖ రాసింది. ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు సమర్పించాలని కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు నమోదు చేసి ఈడీ అధికారులు సైతం దర్యాప్తు మొదలుపెట్టనున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహా ఐదుగురిని సీఐడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈడీ ఎంట్రీ ఇవ్వడంతో ఈ కేసు ఎలాంటి మలుపు తీసుకోబోతుందనే దానిపై ఉతంఠ నెలకొంది.

# టీమిండియాకు షాకిచ్చిన ఆర్చర్

లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ కథ ముగించి తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత జట్టుకు షాక్ తగిలింది. క్రిస్ వోక్స్ వేసిన ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో మూడు ఫోర్లతో దూకుడు కొనసాగించిన యశస్వీ జైస్వాల్ (13) ఔటయ్యాడు. నాలుగేళ్ల తర్వాత పునరాగమనం చేసిన జోఫ్రా ఆర్చర్ (1-1) తన తొలి ఓవర్లోనే డేంజరస్ యశస్విని ఔట్ చేశాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసిన ఆర్చర్.. మూడో బంతికి ఓపెనర్‌ను డిఫెన్స్‌కు సిద్ధం చేశాడు. కానీ, బంతి ఎడ్జ్ తీసుకోగా స్లిప్‌లో ఉన్న హ్యారీ బ్రూక్ ఒడుపుగా అందుకున్నాడు. అంతే.. ఆర్చర్ తనదైన స్టయిల్లో సంబురాలు చేసుకున్నాడు. ప్రస్తుతం కేఎల్ రాహుల్(1) జతగా కరుణ్ నాయర్ (2) ఆడుతున్నాడు. రెండు ఓవర్లకు టీమిండియా స్కోర్.. 16/1. ఇంకా గిల్ సేన 371 పరుగులు వెనకబడి ఉంది.




# విహారయాత్రకు రాలేదు

లండన్ : క్రికెటర్లు ఇక్కడికి విహారయాత్రకు రాలేదని, దేశం తరఫున ఆడేందుకు వచ్చారని టీమ్ఇండియా చీఫ్‌కోచ్ గౌతం గంభీర్ స్పష్టం చేశాడు. సిరీస్ జరుగుతున్న సమయంలో క్రికెటర్లతో కుటుంబసభ్యులు కలిసుండటంపై బీసీసీఐ నిబంధనలను ఈ సందర్భంగా గంభీర్ సమర్థించాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ఓటమి తర్వాత బీసీసీఐ ట్రావెల్ పాలసీలో మార్పులు తీసుకొచ్చింది. 45 రోజులకు మించిన టూర్‌లో రెండు వారాల పాటు కుటుంబసభ్యులతో ఉండేందుకు బోర్డు అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో గౌతీ స్పందిస్తూ 'కుటుంబాలు అందరికీ కీలకమే, కానీ ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఇక్కడికి మనం విహారయాత్రకు రాలేదు, ఒక ఉద్దేశంతో వచ్చాం. డ్రెస్సింగ్‌రూమ్‌లో కొద్ది మందికి దేశం గర్వపడేలా రాణించే అవకాశం లభిస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఉండేందుకు నేను వ్యతిరేకం కాదు. ఫ్యామిలీకి ప్రాముఖ్యత ఉన్నా.. మన లక్ష్యం వేరే అన్న సంగతి మరువకూడదు' అని అన్నాడు.



# హైదరాబాద్ రన్నర్స్

## 21 రోజులు 21 కిలో మీటర్లు

హైదరాబాద్ : హైదరాబాద్ రన్నర్స్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. మెరుగైన ఫిట్‌నెస్, ఏకాగ్రత, మానసిక సంసిద్ధత సాధించాలన్న తపనతో కొంత మంది అథ్లెట్లు వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు. మామూలుగా ఒక రోజు 21కి.మీలు పరుగెత్తడం సాధారణం. కానీ వరుసగా 21 రోజుల పాటు ప్రతీ రోజు 21కి.మీల పరిగెత్తడం మామూలు విషయం కాదు.



ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు కొందరు. 21 రోజుల వరకే పరిమితం కాకుండా కొంత మంది ఏకంగా 100 రోజుల పాటు పరుగు ప్రయాణాన్ని కొనసాగించడం విశేషం. ఈ అలుపెరుగని ఫీట్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రవణ్ ద్విబాష్యం, జగన్‌మోహన్‌రెడ్డి, మురళీ కరణం, విజయ్‌భాస్కర్‌రెడ్డి ఉన్నారు. అరుదైన ఫీట్‌పై శ్రవణ్ స్పందిస్తూ 'ప్రతీ రోజు పరిగెత్తడం వలన గాయాలు అవుతాయన్న వాదనను బ్రేక్ చేసేందుకు ఈ చాలెంజ్ ఎంచుకున్నాను. సరైన విశ్రాంతికి తోడు రికవరీ, ఆహారం మనల్ని శక్తివంతులను చేస్తుంది. నేనైతే ఎలాంటి ప్రత్యేక ఆహారం తీసుకోకుండా, కేవలం ఇంట్లో వండిన వాటినే తీసుకున్నాను. దీని ద్వారా నన్ను నేను పరీక్ష చేసుకోవడంతో పాటు స్ఫూర్తి కల్గించుకునేందుకు ఉపయోగపడింది' అని చెప్పుకొచ్చాడు. మరోవైపు 50 ఏండ్ల ఫిజియో ఫిట్‌నెస్ సలహాదారు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ రోజు 21కి.మీలు పరిగెత్తుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# జొకోకు మరోసారి ఆశాభంగం



లండన్ : కొద్దిరోజుల క్రితమే పారిస్ వేదికగా ముగిసిన ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో టైటిల్ కోసం ఎర్రమట్టి కోర్టులో కొదమసింహాల్లా పోరాడిన టాప్ సీడ్ యానిక్ సిన్నర్ (ఇటలీ), కార్లొస్ అల్కరాజ్ (స్పెయిన్) మరోసారి రసవత్తర పోరుకు సిద్ధమయ్యారు. ఈసారి వీళ్ల టైటిల్ పోరుకు పచ్చికతో కూడిన వింబుల్డన్ సెంటర్ కోర్టు వేదిక కానుంది. ఈ ఇరువురూ శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో తమ ప్రత్యర్థులను మట్టికరిపించి ఫైనల్‌కు అర్హత సాధించారు.ఈ టోర్నీలో హ్యాట్రిక్ టైటిల్ దక్కించుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగిన డిఫెండింగ్ చాంపియన్ అల్కరాజ్.. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ మొదటి సెమీస్‌లో 6-4, 5-7, 6-3, 7-6 (8/6)తో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)ను ఓడించాడు. ఇక రెండో సెమీస్‌లో సిన్నర్.. 6-3, 6-3, 6-4తో నొవాక్ జొకోవిచ్ (సెర్బియా)ను వరుస సెట్లలో చిత్తుచేసి తొలిసారి వింబుల్డన్ ఫైనల్ చేరాడు. కెరీర్‌లో 25వ టైటిల్ సాధించాలనే ఆశయంతో బరిలో నిలిచిన జొకోకు మరోసారి నిరాశే ఎదురైంది.

# రీల్స్ కారణం కాదట..



గురుగ్రామ్: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన జాతీయ యువ టెన్నిస్ ప్లేయర్ రాధికా యాదవ్ హత్య కేసు కీలక మలుపు తిరిగింది. సోషల్‌మీడియాలో రీల్స్ చేస్తున్న కారణంగా తండ్రి దీపక్ చేతిలో రాధిక హత్యకు గురైందన్న వార్తను ఉటంకిస్తూ పోలీసులు మరో విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. టెన్నిస్ అకాడమీ విషయంలో రాధికకు తండ్రి దీపక్ మధ్య ఏర్పడిన వివాదం హత్యకు దారితీసిందని పోలీస్ అధికారులు శుక్రవారం పేర్కొన్నారు. అకాడమీ ద్వారా కూతురు సంపాదించే సొమ్ముతో జీవితం గడుపుతున్నాడన్న ఇరుగుపొరుగు వాళ్ల సూటిపోటి మాటలకు విరక్తి చెందిన దీపక్.. ఈ దారుణానికి ఒడికట్టినట్లు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ యశ్వంత్‌యాదవ్ తెలిపాడు. 'అకాడమీ బంద్ చేయాలంటూ తండ్రి కోరినా.. రాధిక వినలేదు. దీంతో విసుగెత్తిన దీపక్ లైసెన్స్‌డ్ రివాల్వర్‌తో ఐదు రౌండ్ల పాటు కాల్పులు జరిపాడు. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది' అని వివరించాడు. అయితే ఈ కేసులో రాధిక వాడిన ఫోన్‌తో పాటు సోషల్‌మీడియా అకౌంట్లపై పోలీసులు దృష్టి సారించారు.


పెన్ సత్తా
RNI:APTEL/2023/87729
శనివారం 12-07-2025



# సెన్సార్ కట్స్..పై నటి ఆగ్రహం

సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సీబీఎఫ్‌సీ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎల్2 ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం 'సూపర్‌మ్యాన్' సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని సీబీఎఫ్‌స తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య 'జోష్' సినిమాతో పాటు 'స్నేహగీతం' సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

# రవితేజతో మ్యాడ్ డైరెక్టర్?



రవితేజ 'మాస్ జాతర' సినిమా వచ్చే నెల 27న విడుదల కానుంది. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఈ సినిమా విడుదల కాకముందే ఇదే సంస్థ రవితేజతో మరో సినిమా చేసేందుకు రెడీ అయ్యిందని విశ్వసనీయ సమాచారం. 'మ్యాడ్' ఫ్రాంచైజీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న కల్యాణ్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తారట. ఇటీవలే ఈ కథను రవితేజ, నాగవంశీలకు దర్శకుడు కల్యాణ్ శంకర్ వినిపించారని, ఫాంటసీ కామెడీ నేపథ్యంలో తయారైన ఈ కథ విని రవితేజ, నాగవంశీ ఫుల్‌గా ఇంప్రెస్ అయ్యారని ఫిల్మ్ వర్గాల భోగట్టా. 'మాస్ జాతర' తర్వాత కిశోర్ తిరుమల సినిమా చేస్తారు రవితేజ. ఆ సినిమా అవ్వగానే కల్యాణ్ శంకర్ సినిమా ఉంటుందని తెలుస్తున్నది.

# గ్రాఫిక్స్ విషయంలో చిరు సంతృప్తి



2023 అక్టోబర్లో ఆకాశమంత అంచనాలతో చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్ మొదలైంది. 'జగదేకవీరుడు- అతిలోకసుందరి' స్థాయిలో సినిమా ఉంటుందని మేకర్స్ కూడా నమ్మకం వెలిబుచ్చారు. ఈ ఏడాది జనవరిలోనే సినిమాను విడుదల చేయనున్నట్టు గతంలో ప్రకటించారు. కానీ అది జరగలేదు. ప్రమోషన్లో భాగంగా విడుదల చేసిన టీజర్‌లో సీజీ వర్క్ పేలవంగా ఉందని విమర్శలు రావడంతో 'విశ్వంభర'కు కష్టాలు మొదలయ్యాయి. ఎందుకంటే కథ రీత్యా 'విశ్వంభర'లో సీజీ వర్క్ చాలా ప్రధానం. దాదాపు గంటకు పైగా ఈ సినిమాలో గ్రాఫిక్ వర్కే ఉంటుందట. దాంతో సీజీ విషయంలో మేకర్స్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. అమెరికాకు చెందిన ప్రముఖ స్టూడియోస్‌కి 'విశ్వంభర' సీజీ వర్క్ బాధ్యతను అప్పగించారు. ఎట్టకేలకు ఈ సినిమా సీజీ వర్క్ కంప్లీట్ అయ్యిందని తెలుస్తున్నది. తాజాగా 45 నిమిషాల గ్రాఫిక్స్ వర్క్‌ని ఇటీవలే చిరంజీవి చూసి, ఔట్‌పుట్ విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారట. ఓ పాట, ప్యాచ్ వర్క్ మినహా ఈ సినిమా పూర్తయింది. ఆ మిగిలిన వర్క్‌ని వీలైనంత త్వరగా ముగించాలని చిరంజీవి యూనిట్‌కు సూచించారట. సెప్టెంబర్ 18న 'విశ్వంభర'ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి వశిష్ట మల్లిడి దర్శకుడు. త్రిష కథానాయిక. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# సౌత్ సినిమాలు దేశానికి మార్గదర్శకాలు



సంజయ్ దత్, ఇప్పుడు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తున్నారు. తాజాగా ఆయన కన్నడ చిత్రం 'కేడీ ది డెవిల్' ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంజయ్ దత్ మాట్లాడుతూ .. మార్పులకి అనుగుణంగా మనం కూడా మారాల్సిన అవసరం ఉంది. సౌత్ ఇండియన్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో వచ్చిన మార్పులను అన్ని భాషల వారు ఆచరిస్తే బాగుంటుందని చెప్పుకొచ్చాడు. బాలీవుడ్ చిత్ర పరిశ్రమ గతంతో పోలిస్తే ఇప్పుడు చాలా మిస్ అవుతుంది. ఇప్పుడు సినిమాలన్నీ కూడా నెంబర్స్ చుట్టూ తిరుగుతున్నాయి. మూస పద్ధతిని పక్కన పెట్టకుండా, కొన్ని విషయాలని పట్టుకొని పోతే నష్టం మరింత ఉంటుందని సంజయ్ దత్ హెచ్చరించాడు. నాకు ఈ ఇండస్ట్రీలో ధర్మేంద్ర, అమితాబ్ బచ్చన్, దిలీప్ కుమార్, సంజీవ్ కుమార్ లాంటి గొప్ప నటులతో పని చేసిన అనుభవం ఉంది. అప్పట్లో స్క్రిప్ట్‌పై ఓ సీరియస్ డిస్కషన్ ఉండేది. అందరూ కలిసి చర్చించేవాళ్లం. అందుకే అవి క్లాసిక్స్ అయ్యాయి అన్నారు. బాలీవుడ్‌లో వరుసగా పెద్ద హీరోల సినిమాలు ఫ్లాప్ అవుతుండగా, సంజయ్ దత్ గతంలోనూ ఫిల్మ్ మేకర్స్‌పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. రానున్న రోజులలో మారని పక్షంలో తీవ్ర నష్టాలు చవి చూడాల్సి వస్తుంది అని హెచ్చరించారు. అయితే ఇప్పటికీ బాలీవుడ్ లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని ఆయన వాపోయారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాల్లో కంటెంట్, కథ, టెక్నికల్ స్టాండర్డ్ లు గణనీయంగా మెరుగయ్యాయన్న విషయం పట్ల సంజయ్ దత్ క్లారిటీగా మాట్లాడారు. సౌత్ సినిమాలు అనేవి ఇప్పుడు దేశానికి మార్గదర్శకాలు అవుతున్నాయి. బాలీవుడ్ మెరుగుపడాలి అంటే ఇదే దారిలో నడవాలి అని వ్యాఖ్యానించారు. సంజయ్ దత్ లాంటి సీనియర్ నటుడు చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.



# పెళ్లి సంబంధం కుదిరిందా...



ఓ యంగ్ హీరోయిన్ హల్దీ ఫోటోలు షేర్ చేయడంతో, ఇప్పుడు ఈ భామ కూడా పెళ్లి పీటలు ఎక్కుతుందా ఏంటా అనే ఆలోచనలో పడ్డారు. కొందరైతే ఏకంగా కంగ్రాట్స్ కూడా చెబుతున్నారు. మేటర్‌లోకి వెళితే టిక్ టాక్ వీడియోలు ద్వారా ఎంతో మంది వెలుగులోకి వచ్చారు. తమ ట్యాలెంట్ ప్రపంచానికి పరిచయం చేసారు. అలా టిక్ టాక్ వీడియోల ద్వారా సత్తా చాటిన వారిలో దీపిక పిల్లి ఒకరు. ఈ ముద్దుగుమ్మ మొదటిగా లిప్ సింక్ మరియు డబ్ స్మాష్ వీడియోలతో చాలా పాపులర్ అయ్యింది. టిక్ టాక్‌లో ఆమెకి 1.1 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు, అంటే ఆమె ఎంత క్రేజ్ ఎలాంటిదో మనకి అర్థమవుతుంది. ఈ క్రేజ్‌తో టీవీకి పరిచయమై, ప్రముఖ డ్యాన్స్ షో 'ఢీ' లో యాంకర్ మరియు మెంటార్‌గా ఎంట్రీ ఇచ్చింది. అక్కడ ఆమెకు మరింత క్రేజ్ రావడంతో జబర్దస్త్ వంటి షోల్లోనూ తన ప్రతిభను ప్రదర్శించింది. తనకు వచ్చిన ఈ క్రేజ్‌తో ఆమె బిగ్ స్క్రీన్ పై కూడా అడుగు పెట్టింది. మొదటగా 'వాంటెడ్ పండుగాడు' సినిమా ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె, తర్వాత 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' సినిమాతో మరోసారి అలరించింది. ఈ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ కాకపోయినప్పటికీ, అందం మరియు అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది. ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో హల్దీ ఫొటోస్ షేర్ చేసి ఫ్యాన్స్‌తో సంతోషం పంచుకుంది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అయిపోయాయి. ఈ పిక్స్ చూసిన నెటిజన్స్ దీపికకి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. పెళ్లి సంబంధం కుదిరిందా, ఎప్పుడు మ్యారేజ్ చేసుకుంటున్నావ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# అది నా జీవితాన్ని మార్చింది

మనసులోని అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టడం శృతిహాసన్ ప్రత్యేకత. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పెళ్లిపై తన అభిప్రాయాన్ని చెప్పారు శృతిహాసన్. అలాగే తన కెరీర్ గురించి కూడా ఆసక్తికరంగా మాట్లాడారామె. 'వైవాహిక వ్యవస్థపై నాకు నమ్మకం ఉంది. అది ఇద్దరు వ్యక్తుల జీవితాలకు సంబంధించిన అంశం. దాన్ని ధృవీకరించడానికి చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నేను కూడా ఒకసారి పెళ్లికి దగ్గరగా వెళ్లాను. కానీ ముడిపడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటి అవ్వాలంటే ముందు వారి అభిప్రాయాలు కలవాలి. అది ఓ జీవిత కాలపు బాధ్యత. అందుకే కొందరికి అది సెట్ కాదు.' అంటూ చెప్పుకొచ్చారు శృతిహాసన్. కెరీర్ గురించి మాట్లాడుతూ 'నా కెరీర్‌లో తొలి విజయం మాత్రం 'గబ్బర్‌సింగ్' సినిమానే. ఆ విధంగా టాలీవుడ్ ఇండస్ట్రీకి నేనెప్పుడూ రుణపడి ఉంటా. 'గబ్బర్‌సింగ్' ఆఫర్‌ని కొన్ని కారణాల వల్ల రిజెక్ట్ చేశా. కానీ హరీశ్‌శంకర్ పట్టుబట్టి నాతో ఆ పాత్ర చేయించారు. అది నా జీవితాన్ని మార్చింది.' అంటూ గుర్తు చేసుకున్నారు శృతిహాసన్. 'కూలీ' సినిమా గురించి మాట్లాడుతూ 'తమిళ సినిమాకు మా నాన్న, రజనీకాంత్ రెండు కళ్లు లాంటివారు. ఇన్నాళ్లూ రజనీ అంకుల్‌ని మా నాన్న దృష్టికోణంలోనే చూశాను. ఇప్పుడు ఆయనతో డైరెక్టర్‌గా వర్క్ చేస్తుంటే ఆయనెందుకు సూపర్‌స్టార్ అయ్యారో అర్థమైంది. రజనీసార్ ఎనర్జీకి ఎవరూ సరితూగరు. అమితాబ్, కమల్‌హాసన్, రజనీకాంత్.. ఈ ముగ్గురినీ ఒకరితో ఒకర్ని పోల్చలేం. ముగ్గురూ ముగ్గురే.' అంటూ శృతిహాసన్ పేర్కొన్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com